


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# గ్రేటర్ హైదరాబాద్

గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు 11







## నియోజకవర్గ ప్రజలకు పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే గాంధీ దసరా శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు పీఏసీ ఛైర్మన్ ,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ స్థాపన కు నిదర్శనంగా, విజయాలు అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మి చెట్టుకు పూజలు చేసే సంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. విజయానికి సంకేతం దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీప్రార్థించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరుకున్నారు.




# దుర్గం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్**





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దుర్గం చెరువును తెలంగాణలో ఒక ప్రధాన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఎన్డిపి, లేక్స్ విభాగాలతో రహేజా ఐటీ పార్క్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ దుర్గం చెరువును పరిశీలించి, చెరువు ప్రొటెక్షన్ పనులతో పాటు ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో పరిసర కాలనీలు ముంపు బారిన పడకుండా ఉండేందుకు చెరువు నీటి మట్టాన్ని ఎఫ్టిఎల్ కంటే తక్కువగా ఉంచాలని లేక్స్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ ప్రోత్సాహంతో రహేజా ఐటీ పార్క్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) పథకం కింద దుర్గం చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సమకూర్చడానికి ముందుకొచ్చింది. రెండు సంవత్సరాల పాటు చెరువును సంరక్షించడానికి ఆ సంస్థ బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగా చెరువు చుట్టూ కంచె ఏర్పాటు, నిరంతర శుభ్రపరిచే చర్యలు, నీటిమొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించడం, అలాగే వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలు కల్పించ నున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రహేజా ప్రతినిధులను పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ఎస్ఎన్డిపి, లేక్స్ విభాగాలను కూడా లేక్ ప్రొటెక్షన్, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్ర పరిశీలనలో జిహెచ్ఎంసి కమిషనర్ వెంట హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, జీహెచ్ఎంసీ ఎస్.ఇ. శంకర్ నాయక్, రహేజా గ్రూప్ నుండి బాలరాజు, జీహెచ్ఎంసీ ఇ.ఇ. శిరీష, సీజీఎం (ఎస్టిపి) పద్మజ, లేక్స్ విభాగం డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్ లు ఉన్నారు.

## శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వి.శ్రీహరి–వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీదుర్గామాత విగ్రహానికి ఆలయ కమిటీ చైర్మన్ వి. శ్రీహరి,వైస్ చైర్మన్ వర్కల సత్యనారాయణ,కార్యదర్శి వి. ముఖేష్,కోశాధికారిణి కె.కరుణలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహానికి స్థానిక ప్రజలువిచ్చేసి,అమ్మవారికి ఎంతో భక్తిభావంతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులను పొందుతున్నారని వారు చెప్పారు. ఇక్కడి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని,స్థానిక ప్రజలుసైతం భారీగా ఇక్కడికి తరలివచ్చి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ,ప్రసాదాలను స్వీకరిస్తున్నారని వారు తెలిపారు.

## శ్రీమహిషాసుర మర్దిని మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో అమ్మవారు ప్రత్యేకంగా శ్రీమహిషార మర్దిని మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ



హారతి,పల్లకి సేవ అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శరన్నరాత్రి ఉత్సవాల్లో ఆలయ పూజా కమిటీ,మహిళా కమిటీ, యువతీ,యువకుల సేవా కమిటీ కార్యవర్గంప్రతినిధులు తమవంతు నిత్యం ఆలయంలో చేపడుతున్న పూజా,ఉత్సవాల కార్యక్రమంలో భాగస్వామ్యంఅయి సేవలు అందిస్తున్నారు.

# నయన మనోహరం దేవీ దర్శనం

## ముగిసిన సంగీత నృత్యోత్సవాలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : కూచిపూడి నృత్యాంశాలతో దేవీ దర్శనం కలిగించి ప్రేక్షకుల్లో భక్తి భావం పెంపొందించారు. ఆవాహన, ఇషాని, సంగీతం, నాటక కథ, భజన, శబ్దం అంశాల సమ్మేళనంతో నయన మనోహరంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న మూడు రోజుల సంగీత నృత్యోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ముగింపు ఉత్సవంలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ నాట్య గురు డాక్టర్ అరుణా భిక్షు శిష్య బృందం దేవీ దర్శనం కూచిపూడి నృత్యాంశాలు ప్రదర్శించారు. శివుడు పంచభూతాల స్వరూపం అని చాటి చెబుతూ "భో శంభో" కీర్తనకు నర్తించి అలరించారు. దివంగత డాక్టర్ ఎన్.వై.బిక్షు రాసిన శ్లోకంతో ప్రారంభమై విశేషంగా ఆసక్తికరంగా సాగింది. డియస్వీ శాస్త్రి గానం చేయగా మహతి భిక్షు, ఉదయ్ కృష్ణ, గౌతమ్ మహేశ్వర్, రమ్య సాహితీ, ప్రణతి గోటూరి, త్రిలోక్య, ఇంద్రాణి అనిశెట్టి తదితరులు నర్తించారు. పార్వతి దేవి ఇషాని వైపు ప్రయాణాన్ని వివరించే అద్భుత ప్రదర్శన అరుణా భిక్షు నృత్య దర్శకత్వంలో అర్థవంతంగా లయబద్ధంగా సాగింది. శారదాంబ దేవికి అంకితం చేస్తూ సరస్వతి భజన మిశ్ర చాపు తాళంలో కళ్యాణి రాగంలో స్మితా మాధవ్ గానం చేయగా కళ్ళకు కట్టేలా ప్రదర్శించారు. డాక్టర్ పి. నాగరాజు రచించిన మహిషాసుర మర్దని నృత్య నాటక శబ్దం అంశాన్ని కూచిపూడి యక్షగాన సమ్మేళనంలో ప్రదర్శించి మైమరపించారు. ప్రముఖ నర్తకి కోకా



విజయలక్ష్మి నృత్య కళాకారుల అలంకరణ, మురళి టీమ్ ఆహార్యం ఆకర్షణీయంగా ఉంది. తొలుత సూర్యప్రకాష్, వడ్డి వరలక్ష్మి, శివశంకర రావు స్మారక సేవా సమితి కళాకారులు వీనులవిందుగా అమ్మవారిని స్తుతిస్తూ జానపద భక్తి సంగీతం సమర్పించి కరతాళ ధ్వనులు అందుకున్నారు. ప్రముఖ నాట్య గురువు కళా కృష్ణ , తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, సినీ దర్శకురాలు నందిని రెడ్డి పాల్గొని నృత్య కళాకారులను, గాయకులను సత్కరించి అభినందించారు. మురళీకృష్ణ వ్యాఖ్యానం ప్రత్యేక ఆకర్షణ కాగా, ఆర్. వినోద్ కుమార్ సమన్వయం చేశారు.

# ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్ పేట డివిజన్ బాపూనగర్ లో సేవా భాయ్ సంఘ్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని ఆయన బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చరణ్ సింగ్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,నాయకులు లలిత గోపీలాల్ చౌహాన్,కొలన్ బాల్ రెడ్డి,హరిసింగ్ జాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్,విక్కీ జాదవ్,జెతిన్,అరుణ్ తదితరులున్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం నాగోల్ జడ్పీహెచ్ఎస్ శంకర్ నాయక్ జెడ్ పి హెచ్ ఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్ జోన్ జిల్లా స్థాయి నుంచి 69 ఎస్ జి ఎఫ్ వాలీబాల్, కబడ్డీ కోచింగ్ నుంచి అండర్ 14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఘట్కేసర్, కూకట్పల్లి టీంలు డిస్టిక్ లెవెల్ టోర్నమెంట్ నుంచి 88 మంది ఎంపిక అయ్యారు. వారిని ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీదేవి, శ్రీనివాస్ యాదవ్, పద్మావతి, మహేందర్, మమతా తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లో బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లోని శ్రీ లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ ఉత్సవంలో నాల్గవ తరగతి ఉద్యోగుల తరపున తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ పాల్గొని మహిళలతోకల్సి ప్రత్యేకంగా బతుకమ్మను ఆడి,మహిళలందరికి బతుకమ్మ పండుగ, దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు ఎంతో ఆనందోత్సవంతో, భక్తిభావంతో జరుపుకునే పండుగల్లో బతుకమ్మ పండుగ అని,అందుకే ప్రతి ఏటా మహిళలు బతుకమ్మ పండుగలో ఎంతో ఉత్సహంలో పాల్గొని బతుకమ్మను ఆడుతుంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిత,మాధూరి,ప్రియాంక,రేవతి తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని,బతుకమ్మను ఆడారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైటెక్స్ ఎక్సిబిషన్ సెంటర్‌లో బాలీవుడ్ కళాకారుడు మనోజ్ ముంతాషిర్ నిర్వహించిన మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" ప్రదర్శించిన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.దేశం కోసం,జన హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోనున్నట్లు తెలిపారు.వడ్నగర్‌లో సాధారణ కుటుంబంలో పుట్టి బాల్యం నుంచి, ఆర్ఎస్ఎస్‌లో ప్రాచారక్‌గా కష్టసాధనతో ఎదుగుతూ, 1992లో లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన సాహస ఘట్టం వరకు ప్రతి అంశం మన కళ్లముందు ప్రత్యక్షంగా ఆవిష్కృతమైంది.తరువాత గుజరాత్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపి, చివరికి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో మూడు సార్లు వరుసగా ప్రజల విశ్వాసం పొందిన ప్రధానిగా ఆపరేషన్ సిందూర్, రామ్ మందిర్, ఆర్టికల్ 379 ట్రిపుల్ తలాక్ వంటి మహా ఘట్టాలతో భారత్‌ను గర్వపడేలా చేసిన మోదీ జీ జీవన గాధను ఈ సంగీత రూపకంలో అద్భుతంగా ప్రతిబింబించారు.దేశ భక్తిని రగిలించే సంగీతం, మనసును కదిలించే నటన, కట్టిపడేసే కథనం ఇవన్నీ కలిసి మోడీ జీ జీవితం ఒక యుగం ప్రేరణగా మిగిలేలా చేశాయి. ప్రధాని మోదీ వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు, స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని పద్య కథనం, ప్రత్యక్ష సంగీతం కలగలిపి ఉద్వేగభరితంగా ప్రేక్షకులకు అందించారు. ప్రధాని జీవితంలోని విశేషాలను తెలిపే చిత్రాలను సైతం ప్రదర్శనకు ఉంచారు. హైదరాబాద్ వంటి అద్భుతమైన నగరంలో ప్రదర్శన నిర్వహించడంపై నాటక నిర్మాత మనోజ్ తెలిపారు. రెండు గంటల పాటు సాగే మేరా దేశ్ పహలే నాటకాన్ని దేశంలోని ముఖ్య నగరాలన్నింటిలో ప్రదర్శిస్తామని వివరించారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకపోతున్న మోడీ అడుగుజాడల్లో నడుస్తూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జీవిత ప్రయాణాన్ని వర్ణిస్తూ రూపొందించిన "మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" పేరిట అపురూపమైన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు,కేంద్ర , బొగ్గు %డ% గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ,ఎంపీలు ఈటెల రాజేందర్ ,రఘునందన్ రావు , ధర్మపురి అరవింద్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గారు,తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రవి కుమార్ యాదవ్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పద్మ పురస్కార గ్రహీతలు, సినీ ప్రముఖులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : విజయదశమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే దసరా పండుగ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని ఆయన అన్నారు. అంతేకాకుండా.. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు ఆదర్శవంతమైన జీవనాన్ని మనకు గుర్తుచేస్తుందని, వారు పాటించి చూపిన సన్మార్గంలో మనం కూడా ప్రయాణించేందుకు మార్గదర్శనం చేస్తుందన్నారు.మనలోని చెడు ఆలోచనలు వదులుకుంటూ, సానుకూల దృక్పథంతో ముందుకెళ్లేందుకు దసరా పండుగ అందరి జీవితాల్లో శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని కార్పొరేటర్ రాగం అన్నారు.

## ప్రతి మూడు నెలలకోసారి రక్త దానం చేస్తే ఆరోగ్యానికి మంచిది

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి మూడు నెలలకోసారి రక్త దానం చేస్తే ఆరోగ్యానికి మంచిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అరుంధతి ఆసుపత్రి వారి సహకారంతో బుధవారం బోయినపల్లిలోని తన క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే స్వచ్ఛం దంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారైనా రక్త దానం చేస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారవుతారని తెలిపారు. అంతే కాదు వైద్యుల సలహాలు, సూచనలతో వారి పర్యవేక్షణలో నిర్ణీత కాల వ్యవధిల రక్తదానం చేస్తుంటే కొత్త రక్తకణాలు పెరిగి నిత్య యవ్వ నుడుగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలరని ఎమ్మెల్యే అన్నారు.

## పూజిత జగదీశ్వర్ గౌడ్, కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వి పూజిత జగదీశ్వర్ గౌడ్, కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో వందల మంది మహిళలతో బతుకమ్మ ఆడించి.. పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ,ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,సోషల్ మీడియా చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,మిరియాల ప్రీతం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతన శ్రీ కనకదుర్గమ్మ తల్లి బుధవారం మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ప్రథమ అర్చకులు అయినవోలు వెంకట సత్యనారాయణ చార్యులు, అయినవోలు శాండిల్య వారి వేద ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి అమ్మవారికి వేదోత్వంగా జరిపించారు. ఈ మహా పూర్ణాహుతిలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి ధర్మపత్ని, కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి వారి కుమారుడు తరుణ్, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో భజన కార్యక్రమాన్ని పీవీ సుబ్బారావు దివ్య గానామృతంతో అమ్మవారి యొక్క భజన కార్యక్రమం అంగరంగ వైభవపెత్తంగా జరిగింది. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిషాసుర మర్దిని అమ్మవారు సకల కార్యసిద్ధి ఎన్నికలలో విజయాన్ని చేకూరుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేష్, కొలన్ భద్రారెడ్డిరెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, యాదిలాల్, పంగా శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి, బొర్రా చందు, జగన్ యాదవ్, వరగాని వాసు, కొలన్ లక్ష్మారెడ్డి, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మౌలేశ్వరరావు, నాగరాజు యాదవ్, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, మీసాల శ్రీనివాసరాజు, వెంకట్, భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## టిజిఈడబ్ల్యుడిసి అదనపు చీఫ్ ఇంజినీయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ షఫీ మియాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఏడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అదనపు చీఫ్ ఇంజినీర్‌గా మహ్మద్ షఫీ మియాన్ బుధవారం నిజాం కాలేజీలోని టిజిఈడబ్ల్యుఐడిసి కార్యాలయంలో అదనపు చీఫ్ ఇంజినీయర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. మహ్మద్ షఫీ మియాన్ ప్రస్తుతం టిజిఈడబ్ల్యుఐడిసిలోనే సూపరింటెండింగ్ ఇంజినీయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా మహ్మద్ షఫీ మియాన్ మాట్లాడుతూ ప్రస్తుతం తాను ఎస్.ఈ.గా చేపడుతున్న విధులను గుర్తించి,సంబంధిత ఉన్నతాధికారులు అదనంగా తనకు చీఫ్ ఇంజినీర్ పదవి బాధ్యతలను అప్పగించినట్లు,తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

## నాంపల్లి కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్‌లో వాక్ మారథాన్ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రత్యేకంగా వైద్యులు,సిబ్బంది,యువకులతోకల్సి వాక్ మారథాన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి నిత్యం వాకింగ్ ఎంతో అవసరమని,వాకింగ్ చేయడంవల్ల మానసిక వత్తిడినుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. లిక్కర్,స్మోకింగ్ ఇతర దుర అలవాట్లకు దూరంగా ఉండాలని,శారీరక ఫిట్‌నెస్ ఆరోగ్య పరీక్షలవల్లనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గుండెను పదిలంగా ఉంచుకోవాలంటే,అది తమ చేతిలోనే ఉంటుందని,బలమైన గుండె ఉంటేనే బలమైన జీవితం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన జీవితంకోసం అందరిచేత ప్రతిజ్ఞ చేయించి,వాక్‌థాన్‌ను ముగించారు. ఈ కార్యక్రమంలో విశాల్ మహేశ్వరి,డా. శశికాంత్, అమన్ సల్వాన్,అమీరుద్దీన్,సంజీవరావు,నౌషేద్‌అలీ, ప్రభాకర్,ఉషారాణి,సీమా,ఆశీష్ మాథూర్, సంతోష్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధపూజ మన సంస్కృతిలో భాగం

## - ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పనిముట్ల వాడకం మానవ జీవనంలో భాగమైన ఆయుధపూజ ఆరాధన పూర్వ కాలం నుండి ఆచరించడం జరుగుతుందని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,హెచ్ఎండబ్ల్యూఎస్ %డ% ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి చెప్పారు. కార్మికులు వారి బతుకుదెరువు కోసం వాడే పనిముట్లే ఆయుదాల్లాంటివని అయన అన్నారు. కార్మికులకే కాకుండా పలు రంగాలవారు కూడా వివిధరకాల పనిముట్లను ఉపయోగించి జీవనం కొనసాగిస్తారని, అందుకే వాటిని విజయదశమిని పురస్కరించుకొని పూజిస్తారని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా హెచ్ఎం డబ్ల్యూఎస్ %డ% ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ నగరంలోని జలమండలి వివిధ సెక్షన్ల తోపాటు నారాయణగూడ సెక్షన్లో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు మొగుళ్ళ రాజిరెడ్డి తోపాటు జేఏసీ నేతలు రాఘవేంద్ర రాజు, ఆలీ, శ్రవణ్ కుమార్, బి.దేవేందర్, ఎం.రాజా, బి.శంకర్ ప్రకాష్, హాసిం, ఎం.రాంచేందర్, సి.రాజు, సిహెచ్..వినోద్ గౌడ్, బి.మహేష్, అశోక్, వేణు, శ్రీనివాస్, రంగయ్య, తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ఉద్యోగుల వారి వారి కుటుంబాలు సుఖసంతోషాలతో సంతోషకరమైన జీవనం కొరకు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యతతో, ఆనందంగా ముందుకు సాగుదామని ఆకాంక్షించారు.

# నా భూమిని అన్యాక్రాంతం కాకుండా నాకు న్యాయం చేయండి



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తన కు చెందిన రిజిస్టర్ ఐన భూమిని అన్యాక్రాంతం చెయ్యడానికి పలువురు ప్రయత్నిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని, అలాంటి వారికి అధికారులు సైతం వంతపాడుతుండడం తనను మరింత ఆవేదనకు గురి చేస్తుందని బాధితుడు అవేదన వ్యక్తం చేశారు . తనకు, తన స్థలానికి రక్షణ కల్పించాలని సయ్యద్ మీర్ అనే వ్యక్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ మీర్, న్యాయవాది కిషోర్ కుమార్, బాలాజీ, మొహమ్మద్ అహ్మద్, మారుతి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీర్ మాట్లాడుతూ 1984 లో తాను కుద్రత్ బేగం అనే మహిళ వద్ద రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం హాఫీజ్ పేట్ వద్ద సర్వే నెంబర్ 77 నుండి 80 వరకు ఉన్న రెండు ఎకరాల ముప్పై గుంటల స్థలాన్ని కొనుగోలు చేశానని,పంచాయతీ లే అవుట్ లో రిజిస్టర్ చేశానని, 2007 లో ప్రసాద్ అనే వ్యక్తి ఆ స్థలం తనది అంటూ ఆక్రమించాలని చూడగా తాను న్యాయ స్థానాన్ని సంప్రదించానని, కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తరువాత 2010 లో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఏకంగా తనపై కేసు వేశాడని, అప్పుడు కూడా కోర్టు తనకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, హైకోర్టు సైతం తన వద్ద నున్న డాక్యుమెంట్ లను పరీక్షించి రిపోర్ట్ ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించిందని,ఆ కేసు ఇప్పటి వరకు పెండింగ్ లోనే ఉందన్నారు. కానీ గత పది రోజుల నుండి కొంతమంది తాము ప్రసాద్ కు, ఒక ప్రైవేట్ కంపెనీ కి చెందిన వారమని చెపుతూ సదరు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఇదే విషయమై అందరు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుండి స్పందన కరువైందని తెలిపారు. న్యాయస్థానం సదరు స్థలం విషయంలో స్టేటస్ కొ ఆర్డర్ ఇచ్చిందని తెలిపినా కూడా అధికారులు స్పందించట్లేదని, ప్రభుత్వమే తనకు రక్షణ కల్పించి తన భూమి తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# షేక్‌పేట్ డివిజన్‌లో .అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకెవై ఫౌండేషన్ ఆధ్వర్యం లో షేక్‌పేట్ డివిజన్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు ఉచితంగా కళ్ళజోడులు అందజేయనున్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా షేక్‌పేట్ ఖమ్మాన్, ప్రభుత్వ పాఠశాల, శివాజీ నగర్, అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించగా, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు మంచి స్పందన చూపారు. ఈ కార్యక్రమంలో ఎం.అంజన్ కుమార్ యాదవ్ తో పాటు కల్లెం శ్రీనివాస్, షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, జ్యోతి, రమేష్, సోనీ, అఫ్రోజ్, ఒమర్, మక్బూల్, దయానంద్, బాబు రావు, రఘు, బాలు, సత్యనారాయణ యాదవ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా వాసవి క్లబ్స్ లక్ష బెలూన్ల ప్రదర్శన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టే దిశగా సామాజిక అవగాహన కల్పించేందుకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖానా మైదానంలో "సే నో టు డ్రగ్స్" పేరుతో లక్ష బెలూన్ల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకట స్వామి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు బహుముఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ వినూత్న ఆలోచన సమాజానికి స్ఫూర్తిదాయకమని మంత్రి అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ, వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో 64 వేల మంది ఇంజెక్షన్ రూపంలో మత్తుమందులు వాడుతుండగా, 15 లక్షల మంది గంజాయి వంటి పదార్థాలకు బానిసలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు లక్ష బెలూన్ల ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. 1961లో స్వర్గీయ కె.సి. గుప్తా స్థాపించిన వాసవి క్లబ్ ప్రస్తుతం దేశ విదేశాలలో 2000 క్లబ్బులు, లక్ష మందికి పైగా సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం మానసిక దివ్యాంగుల సేవలు, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, జాతీయ జెండా ప్రదర్శన వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. జింఖానా మైదానంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో వాలంటీర్లు, సభ్యులు కలిసి రంగురంగుల లక్ష బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేసి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటారు. వాసవి క్లబ్స్ జంట నగరాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు కేపీహెచ్‌బి కాలనీలో రామ్ లీలా వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: విజయదశమి పండుగ సందర్భంగా గురువారం దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పన్నాల హరీష్ రెడ్డి సహకారంతో పట్లోళ్ళ సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ రమ్య సెంటర్ వద్ద రామ్ లీల సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్స్ వద్ద గురువారం సాయంత్రం 6:30 నుంచి కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రావణ దహనం, కూచిపూడి, స్పెషల్ డాన్స్ యాక్ట్స్, బాణాసంచా కార్యక్రమం జరుగు తాయనీ కావున ప్రజలందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ దసరా ఉత్సవసమితి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తులసి రెడ్డీ, కోటేశ్వర్ రావు, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డీ, దాసరి రమేష్, తుల్జారం , జి ఏల్ యన్ రెడ్డీ, రవి, సుగుణ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో భక్తులకు మహాకాళి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు వీరాంజనేయ దేవాలయంలో అమ్మవారి శరన్నవరాత్రులను పురస్కరించుకొని మంగళవారం రోజున అమ్మవారు మహాకాళి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముక్యులు చందర్, ఆలయ పురోహితులు, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీవీవీపీ ఆసుపత్రుల్లో కార్మికుల సంఖ్యను తగ్గిస్తే ఉద్యమిస్తాం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టీవీవిపి ఆసుపత్రుల్లో గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకున్నా శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు,ఈ నెలలో కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ అధికారులు జీతాలు విడుదల చేయటం సమంజసం కాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ , ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు బుధవారం టీబీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కు వినతి పత్రం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల క్రితం టెండర్ ద్వారా కార్మికులను డ్యూటీలు చేయించుకోవడం జరుగుతున్నదని అన్నారు. టెండర్ కాలపరిమితి ముగిసిన నేటికీ అదే టెండర్లతో ప్రభుత్వం పనులు చేయించుకుంటు కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారని వెల్లడించారు. ముగిసిన టెండర్ల స్థానంలో కొత్త టెండర్లను పిలవాలని కార్మికుల జీతం రూ. 26 వేలకు పెంచాలని అనేక రోజులుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ వాటిని ఏవి కూడా అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయమని అన్నారు. ఇలాంటి అన్యాయాలను ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని కార్మికులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వారితో మాట్లాడుతూ..ఆస్పత్రుల సూపరింటెండెంట్ లు రికనబల్ బెడ్ స్ట్రెంత్ ను పంపించడం జరిగిందని, తద్వార్ల బెడ్ల సంఖ్యను తగ్గించాల్సి వచ్చిందని అన్నారు. మరొమారు ఆస్పత్రుల సూపరింటెండెంట్ లతో మాట్లాడి బెడ్ల సంఖ్యను పెంచి కార్మికులను తగ్గించకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తామని యూనియన్ నాయకులకు వివరించడం జరిగింది.

# భూమి యాజమాన్యం సంబంధిత తప్పుడు ఆరోపణలపై ఎమ్మెల్యే గాంధీ వివరణ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భూమి యాజమాన్యం సంబంధిత తప్పుడు ఆరోపణలపై ఎమ్మెల్యే గాంధీ వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఇటీవలి కాలంలో కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా తనకు,తన కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నామని అసత్య వార్తలు ప్రచురించాయి. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యం, నిరాధారం రాజకీయ ప్రేరేపితమైనవి అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుపుతున్నాను అన్నారు. 1. యాజమాన్య రికార్డులు ప్రకారం : గాజులరామారం సర్వే నంబర్ 307 (పార్ట్) కు సంబంధించిన భూమి, ల్యాండ్ రికార్డ్ చట్టం ప్రకారం తమ అమ్మకందారులకు "రిటైనబుల్ ల్యాండ్"గా వచ్చింది. దాన్ని కొనుగోలు చేశారు. - 1991 నుంచి రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమి "పట్టా భూమి"గా చూపారు.

**2. చట్టబద్ధ కొనుగోలు (2006):** తమ కుటుంబ సభ్యులు ,మరి కొందరు కలసి 2006 సంవత్సరంలో, రాజకీయ జీవితం ప్రారంభించేముందు,1991 లో పట్టా భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం మ్యుటేషన్ అయిన సంబంధిత 11 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశామన్నారు.

**3. హైకోర్టు ప్రక్రియలు:** 2008 లో, తమ అమ్మకందారులలో ఒకరు %ఖ్వాజాఖీజ% నుండి జోక్యం ఉంటుందనే ఉద్దేశంతో హైకోర్టును ఆశ్రయించారు. - APSFC కౌంటర్ అఫిడవిట్ లో ఈ భూమి తమది కాదని, అలాగే తాము స్వాధీనం చేసుకోవాలన్న ఉద్దేశం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. - డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ కూడా తమ కౌంటర్ అఫిడవిట్ లో ఈ భూమి %ఖ్వాజాఖీజ% పరిధిలోకి రాదని ధృవీకరించారు.

- మరో రిట్ పిటిషన్ లో, హైకోర్టు ఈ భూములు "ఇనాం భూములు కావు" అని తీర్పు ఇచ్చింది.ఈ క్రమంలో ఈ భూమి %ఖ్వాజాఖీజ% భూమి కాదు, ఇనాం భూమి కాదు, ప్రభుత్వ భూమి కూడా కాదు అని న్యాయపరంగా నిర్ధారించారు.

**4. హైడ్రా చట్టవిరుద్ధ చర్య:**

21.09.2025 న హైడ్రా అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, ఆదివారం రోజున, తమ భూమిలోకి ప్రవేశించి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు.దీంతో తాము హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. దానిమీద వారు ప్రవేశం లేకుండా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. 5. రాజకీయ ప్రేరేపిత పిటిషన్లు : కొంతమంది రాజకీయ సహచరులు తప్పుడు ఆరోపణలతో రిట్ పిటిషన్లు దాఖలు చేసారని .వాటిలో ఒకటి డిస్మిస్ (వెనక్కి తీసుకోబడింది. )మరొకటి తన రిట్ పిటిషన్ తో కలిపి విన్నపం కొనసాగుతోందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఇప్పటి వరకు హైడ్రా గానీ, రాజకీయ సహచరులు గానీ ఎటువంటి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయలేదని , సరైన ఆరోపణలు ఉంచిన వెంటనే, ఈ భూమి ప్రైవేట్ పట్టా భూమని తాను ఎటువంటి సందేహం లేకుండా నిరూపిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే లయన్స్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ లక్ష్యం

### జిల్లా గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :లయన్స్ ఇంటర్నేషనల్ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా కరువు కాటకాలు , వరదలు లాంటి విపత్కర పరిస్థితి లో సహాయం అందజేసే ఉదరమైన , ఉత్కృష్టమైన సంస్థ అని, పేదవారికి ఆపదలలో సహాయం చేయడం మానవ ధర్మం అని 320ఏ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి చెప్పారు.లయన్స్ జిల్లా 320ఎ సౌజన్యం తో, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా అందించిన ఎమర్జెన్సీ గ్రాంట్ సహాయంతో, ఇటీవల మూసీ నది వరదల్లో నిరాశ్రితులై, సర్వం కోల్పోయిన పేదవారికి వరద సహాయం అందజేయడం జరిగింది. ఇందులో సుమారు 400 మందికి దాదాపు 2000 రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను అందించడం జరిగింది. ఇందులో వంటనూనె, బియ్యము , బట్టలు, పసుపు, ఉప్పు, కారం, గోధుమపిండి, పప్పులు, మొదలైనవి అన్ని కలిపి ఇవ్వడం జరిగిందని రీజియన్ చైర్మన్ లయన్ భరత్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ సురేష్ జగ్నాని, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, జిల్లా క్యాబినెట్ కోశాధికారి భీమ్ రెడ్డి రామ్ రెడ్డి , ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ పి ఆర్ కె నాగరాజు, జి ఇ టి కోఆర్డినేటర్ యాదయ్య గౌడ్ , జోన్ చైర్మన్ సతీశ్ , రీజియన్ సెక్రటరీ చక్రధర్, ప్రెసిడెంట్ వేణు మాధవ్ , నరేష్ , లియో మెంబెర్స్ అరవింద్ , సాత్విక్ , ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్సిఐ కాలేజీలో దసరా ఉత్సవాల్లో ఆయుధపూజ బతుకమ్మ పండుగలు విశిష్టమైనవి

### ఈ ఎస్ సి ఐ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : దసరా మహోత్సవాల్లో అయుధ పూజ, బతుక మ్మలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. అయుధ పూజ మనిషి దైనందిన జీవనంలో ఉపయోగించే పలురకాల పరికరాలు, వాహనాల పట్ల గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేస్తూ వాటిని పూజించి ఆరాధించి జరుపుకోవడం ఆనవాయి తీగా వస్తున్నదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. బుధవారం కాలేజ్ సిబ్బంది సమక్షంలో జరిగిన ఆయుధ పూజ, అనంతరం జరిగిన బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా అయన మాట్లాడుతూ...తనకు, తన కుటుంబాన్ని పోషిస్తున్న కంప్యూటర్లయినా, మిషన్లు అయినా, వాహనాలయినా వాటిని గౌరవిస్తూ పూజిస్తేనే అభివృద్ధి, సంపదలు నిద్ధిస్తాయంన్నారం. తెలంగాణ సాంప్రదాయ పుష్పోత్సవం బతుకమ్మ ప్రకృతితో పెనవేసుకున్న పండుగని తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన ఈ పండుగలు ఈ సంస్థలో పనిచేస్తున్న ప్రతి సిబ్బందిలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలుగాలని కోరుకుంటున్నట్లు రామేశ్వర్ రావు అన్నారు. ఈ సందర్భంగా కాలేజీలోని పలు వాహనాలకు, భవనాలకు, కన్వెన్షన్ సెంటర్ భవనాలకు ఆయుధపూజలో సిబ్బంది వాడే కంప్యూటర్లకు, పూజలు చేసిన అనంతరం జరిగిన బతుకమ్మ ఉత్సవంలో మహిళా సిబ్బంది ఉత్సహంగా పాల్గొన్నారు ఈ ఉత్సవాల్లో కాలేజ్ లోని అన్ని డివిజన్లకు చెందిన హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ సహా ప్రాజెక్ట్స్ చీఫ్ కో ఆర్డినేటర్ డి. శ్రీధర్ బాబు కాలేజ్ చీఫ్ ఎస్. లక్ష్మికాంత రావు, డిప్యూటీ చీఫ్ డాక్టర్ పి రాజారావు తదితరులు పాల్గొన్నారు .

# నిరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి ఈదమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బిసి యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నీరుడు కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గోపనపల్లి, నల్లగండ్లలో బీసీ యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నిరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగండ్ల లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కిరణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు బాలరాజు ముదిరాజ్, రేవంత్ ముదిరాజ్, వంశీ, ఆదిత్య ముదిరాజ్, భాస్కర్, చరణ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## దేవి సంస్థ ఆధ్వర్యంలో 'ధడక్-2025' పేరుతో నవరాత్రి సంబరాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భక్తి, సంస్కృతుల కలబోతగా అత్యంత నగరంలో ప్రతిష్టాత్మకంగా 'ధడక్-2025'ను దేవి సంస్థ చీఫ్ అడ్వైజర్ రాజు మాదిపాడిగె, గౌరవ ఛైర్‌పర్సన్ ప్రసన్న మాదిపాడిగె ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలు, సాంస్కృతిక ప్రతినిధుల బృందంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో శ్రీ మాతా దుర్గా పూజను వైభవోపేతంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంగానే కాకుండా, సామాజిక స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్‌పర్సన్ నీలిమ వేముల, కో-ఫౌండర్, వైస్ ఛైర్‌పర్సన్ కళ్యాణి గుడుగుంట్ల, కో-ఫౌండర్ పల్లవి నాగళ్ల, వైస్ ఛైర్‌పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వైస్ ప్రెసిడెంట్ డా.శ్రావంతి గుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కౌలె జగన్నాథం దసరా శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈ విజయ దశిమి నుంచి ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు, ముఖ్యంగా విశ్వకర్మీయులకు ఆయన దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం బడుగులకు అమలు చేసిన 42 శాతం రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా బడుగులు రాజ్యాధికారం దిశగా పయనించాలని ఈ సందర్భంగా జగన్నాదం సూచించారు.

## నేడు రామాలయంలో విశేష పూజలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గురువారం విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం 6.30 గంటల నుండి మూల విరాట్టులకు అభిషేకం, అలంకరణ, అర్చన, తీర్ధ ప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటల నుండి శమీ పూజ, అర్చన, హారతి, తీర్ధ ప్రసాద వినియోగం కార్యక్రామలు ఉంటాయని తెలిపారు. కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్ధ ప్రసాదలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థానం సముదాయం లో దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, ఈఓ సత్య చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని , అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను దుర్గామాత చల్లగా చూడాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : నవరాత్రుల పర్వదినాల్లో దుర్గామాతను ఆరాధించడం వల్ల సమాజానికి శాంతి, సుభిక్షం కలుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. కూకట్ పల్లి సర్కిల్ సుమిత్రానగర్ (బాగ్ అమీర్) లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు ఆలయంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యదర్శనాన్ని గావించి దేవి కృపాకటాక్షాలకు పాత్రులు అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అమ్మవారిని భక్తితో పూజలు చేస్తూ సమాజంలో మంచి ఆలోచనలు, శాంతి, ఐకమత్యం పెంపొందించుకోవాలి అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు వేదమంత్రోచ్చరణలతో దంపతులు ఇరువురిని ఆశీర్వదించి ఘనంగా సన్మానం చేశారు, స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యాటకులను స్వాగతిస్తున్న గోవా సంస్కృతి

- తెలంగాణ పర్యాటక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్
- టీటీఎఫ్ హైదరాబాద్-25లో అవార్డు అందుకున్న గోవా టూరిజం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎల్లవేళలా పర్యాటకులను వైవిధ్యంతో గోవా సంస్కృతి స్వాగతించడం అభినందనీయం అని తెలంగాణ ప్రభుత్వ యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్(ఐఏఎస్) అన్నారు. నగరంలో రెండు రోజుల పాటు జరిగిన ట్రావెల్, టూరిజం ఫెయిర్(టీటీఎఫ్) హైదరాబాద్-2025 కార్యక్రమంలో 'స్పిరిచ్యువల్ టూరిజం ఇనిషియేటివ్' అవార్డును గోవా టూరిజంకు జయేష్ రంజన్(ఐఏఎస్) ప్రదానం చేశారు. ఈ అవార్డును గోవా టూరిజం తరపున పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయేష్ కంకోంకర్, గోవా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(జీటీడీసీ) సీనియర్ మేనేజర్ విశేష్ జి.నాయక్, పర్యాటక శాఖ ఐఎ సచిన్ గడ్ అందుకున్నారు. గోవా పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఎ.ఖౌంట మాట్లాడుతూ ప్రతి ప్రయాణికుడు గోవా సంస్కృతి, సంప్రదాయాలు, సహజ సౌందర్యానికి ముగ్ధులయ్యేలా అనుసంధానం చేయడమే తమ లక్ష్యం అని



తెలిపారు. గోవా పర్యాటక శాఖ డైరెక్టర్ కేదార్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రముఖులతో కలిసి రాష్ట్రాల పర్యాటకాన్ని సంయుక్తంగా ప్రచారం చేసే ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని.. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. దుర్గాష్టమి సందర్భంగా డివిజన్ శిల్ప బృదావనం లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకుని కనకదుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమినాడు ఏ పని చేసినా విజయం దక్కుతుందని అందుకే ఈ రోజున విజయానికి ప్రత్యేకగా భావిస్తారు అని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక : మర్రి మమతారెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. మంగ ళవారం రాత్రి ఆమె, గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మను పుర స్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధి లోని గోపాల్ నగర్ ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలతో కలిసి ఆటపాటలతో సద్దుల బతుకమ్మను ఆనందో త్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మర్రి మమతారెడ్డి మాట్లాడు తూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృ తి సాంప్రదాయాన్ని చాటి చెబుతాయన్నారు. ఈ సందర్భంగా ఆమె, మల్కాజిగిరి నియోజ క వర్గం




ప్రజలకు దసరా పండుగ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు మహిళలు పాల్గొన్నారు

# పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను పి. జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి.విజయ రెడ్డి రోటరీ చౌరస్తా, పీ.వీ నరసింహారావు విగ్రహం పక్కన గంగమ్మ దేవాలయం (బతుకమ్మ ఘాట్ ) నెక్లెస్ రోడ్,వద్ద ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి మహిళలకు బహుమతులను అందజేశారు.

## చెడుపై మంచికి విజయానికి ప్రతీకగా చేసుకునే దసరా పండగ : గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండగను జరుపుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచికి విజయానికి ప్రతీకగా చేసుకునే దసరా పండగలో అందరి జీవితాల్లోనూ కొత్త వెలుగు నింపాలని కోరారు. శాంతియుత, అభివృద్ధి సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా నియోజకవర్గ డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రీతం రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చెడుపై మంచి సాధించిన విజయాన్ని దసరా సూచిస్తుందని భారతీయ జనతా పార్టీ కేపీహెచ్బీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్. ప్రీతం రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతికత, సన్మార్గంలో నడిపేందుకు దసరా పండుగ ప్రజలందరికీ స్ఫూర్తి ఇస్తుందని తెలిపారు. ఈ పండుగ కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల జీవితాలలో శ్రేయస్సు, ఆనందాన్ని అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అందరి జీవితాలు సుఖసంతోషాలతో నిండేలా చూడాలని ఆ కనకదుర్గమ్మను వేడుకున్నట్లు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేడుక!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్లోనీ దసరా పండుగ పురస్కరించుకొని ట్యాంక్ బండ్ లోని శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, ఆలయ చైర్మన్ గౌతమ్ రావు పటేల్, ఆలయ ఈవో సాంబశివరావు, ముకుందా రెడ్డి, వల్లాల శ్రీనివాస్ యాదవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, మల్కి రెడ్డి సాయి రెడ్డి తదితరులు

## ఆర్టిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆర్టిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఫిలిం ఫెడరేషన్ హాల్లో, ప్రధాన ఎన్నికల అధికారులు, మన ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కానిమిల్లి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారుల సమక్షంలో, యూనియన్ సభ్యుల సమక్షంలో కార్యవర్గం నూతన అధ్యక్షులు: కే శోభరాజ్ (టైగర్ రాజు), ప్రధాన కార్యదర్శి: వెల్లంకి శ్రీనివాస్ కుమార్, కోశాధికారి: పీ నరసింహారెడ్డి తో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి దేవాలయంలో పదవ రోజు వైభవంగా నవరాత్రి ఉత్సవాలు





వనస్థలిపురం,మేజర్ న్యూస్ః హరిహరపురం కాలనీలోని త్రిశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో పదవ రోజు శ్రీ మహా దుర్గా దేవిని శ్రీశ్రీశ్రీ మహిశా సుర మర్దిని దేవిగా, శ్రీ మహా సరస్వతి దేవిని శ్రీశ్రీశ్రీ మహా కామేశ్వరి దేవిగా, శ్రీ మహాలక్ష్మి దేవిని శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి దేవిగా పురోహితులు సుధాకర్‌శర్మ, వారి సహాయకులు శివకుమార్, సాయిలతో కలిసి అలంకరించారు. భక్తులకు ఆలయ కమిటి సభ్యులు, వాలంటీర్లు పూజా కార్యక్రమాలు, తీర్ద ప్రసాదాలు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భాగంగా పదవ రోజు చండీ హోమం నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గం వారి సహకారంతో సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారని ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంకల్ప్ కర్త, ఆలయ చైర్మన్ డి. విజయభాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ ఎన్. నారాయణరెడ్డి, కోశాదికారి ట్రస్టీ కె. రవీంద్రకుమార్, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ గోవిందనాయక్, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ ప్రవీణ్ రాయుడు, ఈశ్వర్‌రాయుడు, స్వతంత్రరెడ్డి, రవీంద్రారెడ్డి, డాక్టర్ భగవాన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, కళ్యాణ చక్రవర్తి, నారాయణమూర్తి, తులసన్న, నారాయణమూర్తి, వెంకటయ్య కౌన్సిల్ చైర్మన్, శ్రీరంగనాథం, వివికె మూర్తి, వెంకటేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, ప్రసాద్, శివకాంత్, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఉత్సవ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న అమ్మ వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ మహిళా దర్మకర్తలు, అమ్మ వార్ల సేవకులు వనజాక్షి, శ్యామల, రజిత, సరళ, సులోచన, రమాదేవి, సరోజనమ్మ, చంద్రకళ, శారద, మధుమతి, రాధిక, మౌనికారెడ్డి, వరలక్ష్మి, హేమ, ఉమ, సరోజిని, వరలక్ష్మి, అనితలు పాల్గొన్నారు. హరిహరపురం కాలనీ అసోసియేషన్ నుండి గౌరవాధ్యక్షులు కెవిఎన్‌రెడ్డి, అధ్యక్షులు శంకర్‌గౌడ్, వైస్ ప్రసిడెంట్ మురళీక్రిష్ణ, జనరల్ సెక్రటరీ సందీప్‌రెడ్డి, నరేష్ జాయింట్ సెక్రటరీ, పృధ్వీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రఘుపతిరావు ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్బీ డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు
## డాక్టర్ శిరీష రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : పండుగలు హిందువులు నిర్వహించుకునే అతిపెద్ద వేడుకల్లో ఒకటి... దేశమంతా ఉన్న హిందువులు దసరాను వైభవంగా జరుపుకుంటారని భారతీయ జనతా పార్టీ కెపిహెచ్బి డివిజన్ సీనియర్ నాయకురాలు, సేవ పక్ష కమిటీ కన్వీనర్ డాక్టర్ శిరీష రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆశీర్వాదం కెపిహెచ్బి డివిజన్ ప్రజలపై ఎల్లవేళలా ఉంటూ సకల శుభాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు.



ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా డివిజన్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ ఆశీస్సులు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో రోహిత్ నరేందర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు..... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్..**

# ఉత్కంఠభరితంగా ముగిసిన తెలుగు సినీ, డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ ఎన్నికలు
## కొత్త కమిటీకి రూపురేఖలు - పనిచేసేవారికి పట్టం కట్టిన సభ్యులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ః తెలుగు సినీ రంగంలో ఆర్టిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన తెలుగు సినీ, డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ ఎన్నికలు (2025%-%2027) ఉత్కంఠభరితంగా జరిగి విజయవంతంగా ముగిశాయి. ఎన్నో రోజులుగా సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా నిలిచిన ఈ ఎన్నికల్లో పాత కార్యవర్గం సత్తా చాటి విజయదుందుభి మోగించింది. ??? ఎన్నికల గణాంకాలు ఈసారి ఎన్నికల్లో 1312 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వివిధ షూటింగ్స్ కారణంగా 629 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించారు. అందులో 559 చెల్లిన ఓట్లు, 54 చెల్లని ఓట్లుగా నమోదు అయ్యాయి. అధ్యక్ష పదవి కోసం పోటీ చేసిన టైగర్ రాజు ( కే.శోభ రాజ్)%-% 505 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు. జనరల్ సెక్రటరీగా పోటీ చేసిన వెల్లంకి శ్రీనివాస్ రావు %-% 364 ఓట్లు సాధించి విజయం సాధించారు.ఖజాంచి పదవికి పోటీ చేసిన పి. నర్సింహారెడ్డి %-% 399 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.? పనిచేసేవారికి పట్టం

"పనిచేసేవారికి పట్టం" అన్న నినాదం ఈ ఎన్నికలలో ప్రతిఫలించిందని పలువురు ఆర్టిస్టులు వ్యాఖ్యానించారు. కష్టపడి పనిచేసే, సభ్యుల సమస్యలను ముందుంచే నాయకత్వాన్ని సభ్యులు ఎన్నుకోవడం విశేషం. **?? కొత్త కమిటీ లక్ష్యాలు,.** నూతన కమిటీ బాధ్య తలు స్వీకరించిన వెంటనే తమ ప్రాధాన్యతలు స్పష్ట ంగా వెల్లడించింది. ఆర్టిస్టుల సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రతా పథకాలు, వర్క్‌ప్లేస్ సేఫ్టీ, శిక్షణా కార్యక్రమాలు. చిన్న ఆర్టిస్టుల హక్కుల పరిరక్షణ, ఇవన్నీ తమ ప్రధాన అజెండాగా ప్రకటించారు. **?? పెరుగుతున్న సభ్యత్వం,,** ప్రస్తుతం యూనియన్‌లో 1312 మంది సభ్యులు ఉన్నారు. యూనియన్ విస్తృత స్థాయిలో పెరుగుతున్న సంకేతమని విశ్లేషకులు పేర్కొన్నారు. **విజేతల స్పందన ..** విజేతలు మాట్లాడుతూ %-%మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది వ్యక్తిగత విజయం కాదు, మనందరి కలసికట్టుగా సాధించిన గౌరవం. మన యూనియన్ కోసం, కళాకారుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం. ప్రతి కళాకారుడి స్వరం వినిపించడమే మా ప్రధాన ధ్యేయం" అని తెలిపారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని సుమిత్రనగర్ శ్రీ కనకదుర్గా దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మహబలి ,పూర్ణాహుతి ,కలశోద్వాసన ,అనంతరం మహప్రసాదవితరణ (అన్నదానం) కార్యక్రమంలో స్థానిక భక్తులతో కలసి కార్పొరేటర్ శ్రీమతి మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

# శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో ఘనంగా లక్ష్మీ నారాయణ హోమము
## ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రంగినేని వెంకట్‌రావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భక్తులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయం గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్‌రావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సాయంత్రం యాగశాలలో మూర్తి మంత్ర హోమములు, బ్రహ్మ శ్రీ మాచిరాజు కిరణ్‌కుమార్ చే శ్రీ వెంకటేశ్వర విలాసం ప్రవచనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన



కార్యదర్శి సత్యనారాయణ, శ్రీధర్, జె. రామలక్ష్మి, సాంబశివరావు, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన దేవాలయాన్ని పూజిద్దాం - హిందూ సంప్రదాయాన్ని కాపాడుకుందాం
## టి.ఎస్.సి.వి రాష్ట్ర అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైద్రాబాద్‌లోని ప్రతిష్టాపత్మకమైన సహారా ఎస్టేట్స్‌లో 4 వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసిన శివాలయం దేవస్థానంలో దేవాలయ కమిటి ఆధ్వర్యంలోనెలకొల్పిన శ్రీశ్రీశ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పురాతనమైనటువంటి శివలింగాన్ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి సందర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి పూజలో పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించడం, అన్నదానానికి సహకరించడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. పురాతనమైనటువంటి దేవాలయాలను సందర్శించి హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్బంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహారా ఉత్సవ కమిటి ఆలయ కమిటి అధ్యక్షుడు యం. వెంకట్‌రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సోషల్ వర్కర్ రంగంలో కౌలె జగన్నాథంకు జాతీయ పురస్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగు సాంస్కృతి సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదంకు సోషల్ వర్కర్ రంగంలో చేస్తున్న సేవలకు గాను జాతీయ పురస్కారం అందజేసింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జగన్నాదంకు దైవజ్ఞశర్మ సమక్షంలో జాతీయ పురస్కారం అందజేశారు. సమాజ హితం కోరుతు తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తనకుజాతీయ పురస్కారం అందజేయడం సంతోషదాయకంగా ఉందని మరింత స్పూర్తితో బడుగుల అభ్యున్నతి కోసం ముందుకస సాగుతానని జగన్నాదం తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాష్టమి పూజ నిర్వహించిన మేయర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): విజయదశమి పురస్కరించుకొని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు దుర్గాష్టమి పూజ నిర్వహించారు. అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, కే వేణుగోపాల్, విజిలెన్స్ డీఎస్పీ నరసింహ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, ఓఎస్డి విజయ్ కృష్ణ, అఖిల్, పేషీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అధికారులకు, సిబ్బంది కి మేయర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రార్థించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం ఇంకా అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్‌న్యూస్: మనిషి తనలోని చెడు మీద నిత్యపోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, శమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిఢవిల్లుతుందని అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.










# హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ డివిజన్‌లోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలు, వసతులను సమీక్షించారు. బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ రూమ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయం మరియు స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా హైటెక్ సిటీ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా జనరల్ మేనేజర్ పరిశీలించారు. పునరాభివృద్ధి పనుల పురోగతిపై డివిజనల్ అధికారులు వివరణాత్మక నివేదికను సమర్పించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని జనరల్ మేనేజర్ అధికారులను ఆదేశించారు.

### నకిలీ కరాచి మెహందీ కోన్‌లను తయారుచేస్తున్న నిందితుడిని పట్టుకున్న సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నకిలీ కరాచి మెహందీ కోన్‌లను తయారుచేస్తున్న ఓ నిందితుడిని సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి కార్టూన్ బాక్సలు,తయారికి సంబంధించిన మిషన్,కార్టూన్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....వట్టిపల్లికి చెందిన మహ్మద్ అబ్దుల్ వసీమ్ (54)మసరత్ మెహందీ యాజమాని. ఇతని మెహందీకి డిమాండ్ తగ్గడంతో, ఇతను పేరుగాంచిన కరాచి మెహందీ కోన్‌ల పేరుతోనే నకిలీ కోన్‌లను తయారుచేసి,మార్కెట్‌లో తనకు తెలిసిన వారికి సరఫరా చేస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం అందడంతో, అతని గోడౌన్‌మీద దాడి నిర్వహించి, అతన్ని పట్టుకుని,అతనివద్దనుంచి మెహందీ తయారికి సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం



బండ్లగూడ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,ఎస్.ఐ.లు కె. రామారావు,ఎం. మధు,పి.సి.లు పి.ఎన్. శ్రీకాంత్‌తోపాటు బండ్లగూడ పోలీసులు పాల్గొన్నారు.

### చందానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ దసరా శుభాకాంక్షలు



చందానగర్,మేజర్ న్యూస్ : దసరా పండుగను పురస్కరించుకుని చందా నగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి డివిజన్ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో ఆనందంగా ఉండాలన్నారు. విజ యానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని ఆమె అన్నారు.



రాంనగర్.మేజర్ న్యూస్: రాంనగర్ లోని జెమిని కాలనీలో ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలను శోభాయమానంగా జరుపుకున్నారు.మహిళాలు, యువత, చిన్నారులు ఆడి పాడి బతుకమ్మను కొలిచి సంబరాలు జరుపుకున్నారు.

### శారదాంబ దర్శనం.. ఉప్పొంగిన భక్తజనం



నల్లకుంట, మేజర్ న్యూస్: శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాల్లో నల్లకుంటలోని శంకరమఠంలో శారదాంబ బుధవారం రాజరాజేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం వేద మంత్రాలతో చండీ హోమం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది.శంకరమఠం ప్రాంగణంలో మహిళలు, యువత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుహాసిని,కుమారి పూజలు జరిపారు.వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.సాయంత్రం జరిగిన వయోలిన్ వాద్య కచేరీ భక్తులను అలరించింది.అంతకు ముందు బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై ఆసక్తికరంగా ప్రవచించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు



### మియాపూర్ డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ప్రజలకు,బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని ఆయన అన్నారు.మనలోని చెడు ఆలోచనలు వదులుకుంటూ, సానుకూల దృక్పథంతో ముందుకెళ్లేందుకు దసరా పండుగ అందరి జీవితాల్లో శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను ఉప్పలపాటి అన్నారు.

### దసరా శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : విజయదశమి పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే దసరా పండుగ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని ఆయన అన్నారు. అంతేకాకుండా.. మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముడి ఆదర్శవంతమైన జీవనాన్ని మనకు గుర్తుచేస్తుందని, వారు పాటించి చూపిన సన్మార్గంలో మనం కూడా ప్రయాణించేందుకు మార్గదర్శనం చేస్తుందన్నారు.మనలోని చెడు ఆలోచనలు వదులుకుంటూ, సానుకూల దృక్పథంతో ముందుకెళ్లేందుకు దసరా పండుగ అందరి జీవితాల్లో శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని రవీందర్ యాదవ్ అన్నారు.

### పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత




హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నెలల కింద నుంచి పోగొట్టుకున్న సెల్ఫోన్లను బాధితులకు పోలీసు అధికారులు అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలలుగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టెలిఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు నమోదైన నమోదైన కేసుల్లో 32 సెల్ఫోన్లను సి ఈ ఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి పట్టుకున్నారు. ఆయా సెల్ ఫోన్లను బుధవారం క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ, క్రైమ్ కానిస్టేబుల్స్ బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పట్టుకున్న పోలీసులను కెసిపి కృష్ణయ్య గౌడ్, ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ అభినందించారు.

### మాంసం మార్కెట్ ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసులో డివిజన్ పరిధిలోని సహారా రోడ్డు విజయనగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన దేశీ కట్స్ మీట్ మార్కెట్ ను బుధవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ మోసపోయిన ఈశ్వరమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ వలలో మరో బాధితుడు

హయత్ నగర్, మేజపర్ న్యూస్: సైబర్ వాళ్ళలో మరో బాధితులు చిక్కుకున్నాడు. కొల్లూరు శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి అన్న పూర్తి డీటెయిల్స్ లేవు అతను ఎక్కడి వాడు ఏ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందింది ఎప్పుడు జరిగింది? ఏం డీటెయిల్స్ లేవు అన్న లైట్ తీసుకోండి

## జై భవాని యూత్ అసోసియేషన్ వారి అమ్మ వారి మండపంలో సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు

### సంజయ్‌కుమార్‌ను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃశ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ వారి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా శ్రీదుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తు ఈ సంవత్సరం 17వ వార్షిక దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో ఉంఆలని అమ్మ వారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే 17వ వార్షిక శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ సారి అమ్మ వారి ఆగమన్ కార్యక్రమంతో మొదలు పెట్టి ప్రతి రోజు విశేషపూజ కార్యక్రమాలు జరిపిస్తున్నామని వివరించారు. ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ 4వ తేదీ శనివారం శ్రీ దుర్గమ్మ నిమర్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని కాలనీ పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు చైతన్య, త్రిశూన్, ఫణి, శ్రీకాంత్, కిట్టు, సుమన్, మహేందర్, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులు అందజేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఓటు హక్కు లేని వాళ్లకు మరియు కొత్తగా ఓటు హక్కు రాని వాళ్లకు ఓటర్ ఐడి కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ యాదవ్ అందజేశారు. సమాజంలో ఓటు హక్కు చాలా విలువైనదని ఒక్క ఓటుతోనే రాజ్యాలు కూలిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని.. యువకులు ఓటు వేసేటప్పుడు ఒక మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుని ఎన్నుకోవాలని.. వివిధ జిల్లాలలో గ్రామాలలో నూటికి 85% ఓటు హక్కు వినియోగించుకుంటుంటే హైదరాబాదులో మనం మాత్రం అన్ని తెలిసి చదువుకుని కూడా కేవలం 45 నుంచి 50% ఓటు హక్కు నే వినియోగించుకుంటున్నాం.. ఆలా కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. నాయకులు.. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను సంబురంగా చేసుకున్న మహిళలు
- అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను తిలకించిన కాలనీల వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃశ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాల నేపద్యంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని త్రిశక్తి దేవాలయం, హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఆట పాటలు, దాండియా నృత్యాలతో సంబురాలు చేసుకున్నారు. వేడుకల కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు హాజరై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సంబురాలు చేసుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను పూల పండుగ వాడవాడల్లో వీది వీధుల్లో మహిళలందరూ ఆట పాటలతో ఆనందంగా ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, కాలనీ అధ్యక్షుడుశంకరయ్యగౌడ్, త్రిశక్తి ఆలయ ఫౌండర్ విజయభాస్కర్, చైర్మన్ నారాయణరెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు విష్ణు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు మురళిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు, దేవాలయ కమిటి సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## శారదానగర్‌లో కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ వారిచే ఘనంగా బతుకమ్మ సంబురాలు

- ఆట, పాటలు, దాండియా నృత్యాలతో ఆలరించిన మహిళలు
- చక్కని బతుకమ్మలకు బహుమతుల ప్రదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధి శారదానగర్ కాలనీ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. రంగు రంగుల పూలతో పేర్చుకు తెచ్చిన బతుకమ్మలతో మహిళలు ఆట పాటలతో ఆలరించారు. చక్కని బతుకమ్మలను గుర్తించి బి. లక్ష్మి, జె. పద్మ, కె. సరస్వతిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. గత 17 సంవత్సరాల నుండి శారదానగర్ కాలనీలో కళాభారతి సంస్థ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కొప్పోలు జగన్నాధరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు యజ్ఞ భగవాన్, కార్యదర్శి పి.వి సుబ్బారావు, సుభాషిణి,



అంజనాదేవి, శ్రీనివాస్, విష్ణుమూర్తి, ప్రదీప్‌రావు, విజయ్‌కిరణ్ శర్మ, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్.ఎన్ రావు, ఇందిర, అశోక్, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు సిహెచ్. హరి,ప్రసాదరావు, విఆర్‌కె హనుమంతరావు, టి. యాదగిరిరావు, ఎస్. అప్పారావు, మహిళా సభ్యులు లక్ష్మి వీరన్న, రాజ్యలక్ష్మి, లక్ష్మీభాయి, సంగీత, ఉష, విమల, జ్యోతిశ్రీ, కళ్యాణి, హర్సిత, కావ్య, సాయిరాం, బ్రాహ్మణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డేజ్ హోమ్‌లో వనస్థలిపురం బిజెపి దుప్పట్లు పంపిణీ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసేవా పక్షం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కాటం క్రాంతి ఆధ్వర్యంలో రెడీ టు సర్వ్ ఓల్డేజ్ హోమ్‌లో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నూతి శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు వీరాస్వామిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు గంగాపురం రామాంజనేయులుగౌడ్, దాసుదయాకర్‌చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు అరుణ్‌జోగి, ఆది నర్సింహ్మారావు, ఓబిసిఅధ్యక్షులు అనిల్‌కుమార్‌గౌడ్, ట్రెజరర్ అశోక్‌కుమార్, రాజుగౌడ్‌లు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసద్దుల బతుకమ్మను పురస్కరించుకొని వనస్థలిపుం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు ఎంతో సుందరంగా సాంప్రదాయంగా వివిధ రకాలైన పూలతో బతుకమ్మలను అలంకరించి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలను ప్రోత్సహిస్తు సుందరంగా తీర్చి దిద్దిన బతుకమ్మలకు ఆలయ కమిటి చైర్మన్ వేముల జయరాములు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్ చేతుల మీదుగా మొదటి, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మీనారాయణ, కార్యదర్శి తడకమళ్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళారవిందం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాయకుడు రామ్ కుమార్ ఆలపించిన శివ స్తోత్రం శ్రోతలను తన్మయులను చేసింది శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక కళారవిందం సాంస్కృతిక సంస్థ నిర్వాహణలో అధ్యాత్మిక సంగీత గాన విభావరి జరిగింది రామ్ కుమార్ సహా గాయనిమణులు తో కలిసి బతుకమ్మ పాటలతో పాటు సినిమా లలో నీ భక్తి గీతాలు మధురం గా ఆలపించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీక లు అన్నారు ప్రముఖ గాయకుడు త్రినాథ రావు మాట్లాడుతూ కళారవిందాం రామ కుమార్ ఉత్తమ అభిరుచి గల సంస్థ నిర్వాహకుడు అని అభినందించారు ప్రముఖ సినీ విశ్లేషకుడు విశ్వనాథ్ దసరా బతుకమ్మ వేడుకలు విశిష్టత వివరించారు విదేశాలకు వెడుతున్న త్రినాథ రావు ను అభినందించారు

# త్వరలోనే ప్రజలు సమాధానం చెప్తారు : కార్తిక్‌రెడ్డి

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి శ్రీ వెంకటేశ్వర కాలనీ సందర్శించి ఈ మధ్య కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో జరిగిన తొపులాటలో సంబంధం లేని వారిని ఎఫ్ఐఆర్‌లో చేర్చి ఇబ్బందులకు గురి అయిన కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నికైనా ప్రకాశ్‌గౌడ్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించి రెండు వర్గాలను సమాధాన పరిస్తే బాగుండేదని, అట్ల వ్యవహరించక ఒకవైపు కొమ్ము





కాయడం ఎంతవరకు సమంజసం అని ఆయన న్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికకల్లో ఉపేందర్‌నాథ్‌రెడ్డి వర్గీయులు బిఆర్ఎస్ పార్టీకి పనిచేసి ప్రకాశ్‌గౌడ్ గెలుపుకు తన వంతు కృషి చేసినను పరిష్కారంగా తాను పార్టీ మారి తనకు మద్దతు తెలిపిన వారికి బహుమానంగా పోలీసుకేసుల పాలు చేయడం వింత అని ఆయన అన్నారు. ఈ మధ్య కాలంలో శంషాబాద్‌లో ఒక బిసి నాయకుడిపై కూడా తప్పులు కేసులు పెట్టడం జరిగిందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ వారికి బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు. అలాగే మెట్రో రైలు మార్గాన్ని మార్చి మణికొండ, రాజేంద్రనగర్‌వారికి ఉపయోగం లేకుండా చేసినను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నోరు మూసుకోని ఉండడం దారుణం అని అన్నారు. త్వరలో మెట్రో రైలు మార్గాన్ని గురించి అందరికి వివరించి ప్రజలతో ఉద్యమం చేపడుతామని అన్నారు.

# బాలు పాటల విభావరి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: శ్రీ రాగ బైరవి సంస్థ నిర్వహించిన బాలు పాటల కుసుమాంజలి పాటల వేడుకలో వంశీ అధినేత డా. వంశీ రామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.

# బాల నాగమ్మ నాటక ప్రదర్శన నేడు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవ క్రాంతి కల్చరల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సామస్కృతిక శాఖ (సౌజన్యం) ఆధ్వర్యంలో నేడు బాలనాగమ్మ జానపద పద్య నాటక ప్రదర్శన నిర్వహించారు. ఎల్ ఐ జీ వెంచర్2లో ఈ ప్రదర్శన రాత్రి ,8గంట లకు ఉంటుంది. దసరా వేడుకల్లో భాగంగా ఈ ప్రదర్శన!యం. అర్జునరావు మాయల ఫకీర్ / సురభి వెంగమాంబ / బాల నాగమ్మ సోమరస్వామి చౌదరి యం. అశ్విని బి. నారాయణ స్వామి పొన్నాడ ఆంజనేయులు శ్రీనివాస్ గురునాదా చారి మను ప్రియ వీవీ ఎన్ రెడ్డి యం ఎస్ డి చక్రవర్తి తదితరులు నటిస్తున్నారు.

# ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు

## – టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01) ఆలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆమనగల్లు పట్టణంలోని శివాలయ నగర్ కాలనీలో ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత శివాలయం ను సందర్శించి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలని, వాటిని సంరక్షించి భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఎంతో నిష్ట, నియమ నిబంధనలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించే దుర్గామాత పవిత్ర పూజా కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటు ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. అమ్మవారి దయతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు అవ్వారి శివలింగం, వెంకటేష్, పూజారి శివ, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ పూలమార్కెట్‌లో పూలను

## పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత కొన్ని రోజులుగా నగరంలో భారీ వర్షాలు కురియడంతో గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌కు దసరా పండుగకోసం వివిధ ప్రాంతాలనుంచి పూల రైతులు తీసుకువచ్చిన పూలు వర్షంతో తడిసిపోవడంతో,చాలా మేరకు పూలు పనికిరాకుండ పోవడంతో పూల రైతులు తీవ్ర నిరాశకు గురిఅయ్యారు. ఈ మేరకు బుధవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డితోకల్సి పూలు అమ్ముతున్న రైతులవద్దకువెళ్ళి,వారికి తగిన ధైర్యాన్ని నూరిపోశారు. అకాల వర్షంవల్ల పూల రైతులు తీసుకువచ్చిన పూలు వర్షానికి తడిసిపోయి పనికిరాకపోవడంతో పూల రైతులు తీవ్ర నిరాశకు గురిఅయ్యారని,పూల రైతులకు జరిగిన నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని ఆయన పూల రైతులకు తగిన హామీ ఇచ్చారు.

# దుర్గమ్మ దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలి

**అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01):దుర్గమ్మ దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. దసరా దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బడంగ్పేట్, బాలాపూర్, మల్లాపూర్, బాలాజీ నగర్ పరిధిలోని పలు మండపాల వద్ద ప్రతిష్టించిన అమ్మవారిని అమరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో జగన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గిరి నాయక్, సురేష్, టిల్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు. బాలాపూర్ లోని దుర్గా అమ్మవారి సన్నిధిలో శివ, శ్రీధర్, మహేష్ తదితరులు ఉన్నారు. బడంగ్ పేట్ లోని బాలాజీ నగర్ 31 వార్డ్ కుమ్మరి వాడలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో సరికొండ రాజ్ కుమార్, ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, బాబు, రాజేష్, నల్లపూసల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సాయి నగర్ ఫేస్ టు రేణుక ఎల్లమ్మ దుర్గ మాత అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో జంగయ్య,




భాను ప్రసాద్, రాజేష్ ఠాగూర్, చందర్, రాజు, ఉమాజీ, మనోహర్, రాఘవేందర్, మనీష్, మహేందర్, ప్రశాంతి గౌడ్, వేణు, ప్రవీణ్, భానుచందర్, విష్ణు తదితరులు అమరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

# దుర్గాదేవి పూజల్లో తలారి మల్లేష్...

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01)ః మనికొండ మున్సిపల్‌లోని దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గా దేవి పూజా మరియు హోమం నిర్వహించగా గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పంచవటి కాలనీకి చెందిన కొనతం లక్ష్మణ్ గౌడ్ ఘనంగా హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01) మండలంలోని కోనాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆమనగల్లు బారసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదిలాల్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత నూనెల్లో సాధ్యమని ఈ కార్యక్రమంలోఉత్సవ కమిటీ సభ్యులు స్థానికులు ,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.